క్లుప్తంగా

బాల్యవివాహాలు నేరం

నర్మెట: బాల్యవివాహాలు చేయడం నేరమని, యువత చెడు అలవాట్లకు, సంఘవిద్రోహ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సీఐ పాటి నాగబాబు అన్నారు. మండలంలోని మల్కపేటలో బుధవారం రాత్రి జాగృతి కళా బృందం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. పిల్లల అపహరణ, షీటీం, భరోసా, గంజాయి, గుట్కా, గుడుంబా క్రయ విక్రయాలు, డయల్ 100, సీసీ కెమెరాల ఆవశ్యకత, రోడ్డుభద్రత, ఆత్మహత్యలు, మూఢనమ్మకాలపై నాటకం ప్రదర్శించారు. ఎస్సై గైకాడి అనిల్ కుమార్, సర్పంచ్ రజితా రవి, పోలీసు సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

జఫర్‌గఢ్: మండలంలోని కోనాయిచలం గ్రామానికి చెందిన సొంటిరెడ్డి తిరుపతిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1995–96 టెన్త్ బ్యాచ్‌కి చెందిన స్నేహితులు కలిసి రూ.15 వేల ఆర్థిక సాయాన్ని మిత్రుడి కుటుంబానికి గురువారం అందజేశారు. శ్రీను, నర్సయ్య, కమలాకర్, శ్రీను, వేణు, ఎల్లయ్య, అశోక్, రాజు, రవీందర్, ప్రభాకర్, విజయ్ ఉన్నారు.

మల్టీపర్పస్ వర్కర్ ఉప్పలయ్యకు రాష్ట్ర అవార్డు



అవార్డు అందుకున్న జోగు ఉప్పలయ్య

దేవరుప్పుల: హైదరాబాద్ రవీంద్రభారతీలో గురువారం రాత్రి జరిగిన పల్లెప్రగతి ఉత్సవాల్లో మండల కేంద్రానికి చెందిన మూగవాడైన మల్టీపర్పస్ వర్కర్ జోగు ఉప్పలయ్య అంకితభావంతో విధులు నిర్వర్తించినందుకు మంత్రి దయాకర్‌రావుచే రాష్ట్ర అవార్డు పొందారు. నిత్యం పారిశుద్ధ్య నివారణకు విస్తృత సేవలందించిన ఉప్పలయ్యకు రాష్ట్ర అవార్డు రావడంపై ఎంపీపీ బస్వ సావిత్రి, జెడ్పీటీసీ పల్ల భార్గవి, స్థానిక సర్పంచ్ ఈదునూరి రమాదేవి, ఎంపీడీఓ టి.సురేష్‌కుమార్, ఉపసర్పంచ్ దశరథ, ఎంపీటీసీ తోటకూరి రేణుక, గ్రామ కార్యదర్శి జిలుకర వెంకన్న, వార్డు సభ్యులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటరు జాబితాలో పేరు సరిచూసుకోండి

బచ్చన్నపేట: మండలంలోని అన్ని గ్రామాల్లో ఓటరు జాబితాలో పేర్లను అందరూ ఒకసారి సరిచూసుకోవాలని తహసీల్దార్ గంగాభవాని అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆమె మాట్లాడారు. బీఎల్‌ఓలు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు ఓటరు జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లలో తప్పులు దొర్లితే మార్పులకు ఫామ్ 8–బి, చేర్పులకు ఫామ్–6 లను నింపి అందించాలన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 21వ తేదీ వరకు కొనసాగుతుందని ఆమె తెలిపారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రాజీనామా చేయాలి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బొల్లెపల్లి కృష్ణ

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో నెలకొన్న ప్రధాన సమస్యల్ని పరిష్కరించలేని డిప్యూటీ సీఎంలుగా పనిచేసిన ఇద్దరు నేతలు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నైతిన బాధ్యత వహిస్తూ పదవులకు రాజీనామా చేయాలని ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్(ఏఐపీసీ) నేత డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డివిజన్ కేంద్రమైన ఘన్‌పూర్‌లో సమస్యలు మేజర్‌గానే ఉన్నాయని, ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంలు.. తమ రాజకీయ ఆధిపత్యపోరుతో అభివృద్ధిని విస్మరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బేతి జయపాల్‌రెడ్డి, తూటి నర్సింహారెడ్డి, కోల శ్రీనివాస్‌గౌడ్, నీల వెంకటేశ్వర్లు, చింత దేవదాసు, తాటికొండ రాజయ్య, కుంభం ఉపేందర్, నీల రాములు, మేడబోయిన సమ్మయ్య, నీల నర్సింహ, పాదల రవి తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా 'పల్లెప్రగతి' సంబురం

చిల్పూరు: జీపీ సిబ్బందికి ప్రశంసపత్రాలు అందజేస్తున్న గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి



జనగామ: కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



కొడకండ్ల: జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎంపీపీ



నర్మెట: జెండా ఆవిష్కరణలో సర్పంచ్ కమలాకర్‌రెడ్డి



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా పల్లె ప్రగతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీల వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు ర్యాలీలు నిర్వహించి జెండాలను ఆవిష్కరించారు. గ్రామసభలను నిర్వహించి అభివృద్ధి నివేదికలను సభకు వినిపించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చాటిన మహిళలకు బహుమతులు అందజేశారు. పట్టణంలో, గ్రామాల్లో నిబద్ధతతో విధులు నిర్వహించే పారిశుద్ధ్య కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లను సత్కరించి ప్రశంసపత్రాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: ఆశ కార్యకర్తలను సన్మానిస్తున్న సర్పంచ్



జఫర్‌గఢ్‌లో..



తరిగొప్పుల: మరియాపురంలో..



బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో ర్యాలీలో సర్పంచ్ దివ్యారెడ్డి తదితరులు



రఘునాథపల్లి: పంచాయతీ కార్మికుడిని సత్కరిస్తున్న సర్పంచ్ శివకుమార్



లింగాలఘణపురంలో..

రూ.లక్ష పథకంలో పద్మశాలీలను చేర్చాలి

చిల్పూరు: ప్రభుత్వం అందించే రూ.లక్ష పథకంలో పద్మశాలీలను చేర్చాలని చేనేత ఐక్య వేదిక సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, సంఘం నియోజకవర్గం నాయకుడు గజ్జెల దామోదర్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని చిన్నపెండ్యాలలో గురువారం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం నూతనంగా చేతి వృత్తి దారులకు ఉపాధి కల్పన కింద ప్రవేశ పెట్టిన రూ. లక్ష పథకంలో పద్మశాలీలను కూడా చేర్చి ఆదుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

తరిగొప్పుల: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ బాశెట్టి హరిప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని అక్కరాజుపల్లి, పోతారం, అంకుషాపూర్, సోలిపూర్, కొత్తతండా, మాన్‌సింగ్‌తండా, వాచ్యాతండా లోని పోలింగ్ కేంద్రాల్లోని ర్యాంపు, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యాలను పరిశీలించారు. ఆయన వెంట గిర్దావర్ రవీందర్ ఉన్నారు.

ఆకాంక్షకు సత్కారం



విద్యార్థిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్

జనగామ రూరల్: ఈసెట్–2023 ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన పురుమ ఆకాంక్షను గురువారం పట్టణంలోని సెయింట్ పాల్స్ హైస్కూల్ యజమాన్యం ఘనంగా సత్కరించి అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. మరియ జోసెఫ్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఇంజనీరింగ్‌లో గొప్ప ర్యాంక్ సాధించడం అభినందనీయమన్నారు. ఆకాంక్ష మాట్లాడుతూ పాఠశాలలో ఉత్తమ విద్య అందించడంతో ఈ ర్యాంక్‌ను సాధించానని.. ఉపాధ్యాయులకు, యజమాన్యానికి కృతజ్ఞత తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు



డిజిటల్ క్లాస్ రూమ్‌ను పరిశీలిస్తున్న నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి

లింగాలఘణపురం: ఇక నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ పాఠాలు బోధించడం జరుగుతుంది. మనఊరు–మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలకు డిజిటల్ బోధనకు ఏర్పాట్లు చేశారు. ఒక్కొక్క పాఠశాలలో సుమారు రూ.1.50లక్షలతో డిజిటల్ బోర్డుల ఏర్పాటుకు తగిన విధంగా నెట్‌వర్క్‌ను అనుసంధానం చేయనున్నారు. లింగా లఘణపురం, కళ్లెం, నెల్లుట్ల, నవాబుపేట, కుందారం, చీటూరు పాఠశాలల్లో 8,9,10 తరగతుల విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధించనున్నారు. ఉపాధ్యాయులకు కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని, ఈ నెల 20 నుంచి డిజిటల్ పాఠాలు ప్రారంభించనున్నట్లు నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి వివరించారు.

పల్లెల అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం



నర్మెట: ఆగపేట భూమిపూజలో అధికారులు, ప్రజాప్రతినిధులు

నర్మెట: పట్టణాలకు దీటుగా పల్లెలను అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ అన్నారు. మండలంలో నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీల భవన నిర్మాణాలకు గురువారం భూమి పూజలు నిర్వహించి వారు మాట్లాడారు. తండాల, ఆవాసప్రాంతాలు, గూడెంల అభివృద్ధేలక్ష్యంగా పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శప్రాయుడని అన్నారు. ప్రతీపంచాయతీలలో ఉపాధిహామీ నిధులు సుమారు రూ. 20 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలు చేయడం జరిగిందని అన్నారు. మరో రూ. 80 లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో లోక్యతండ, ఆగాపేట, ఇప్పలగడ్డ, గుంటూర్‌పల్లి పంచాయతీ భవనాలు నిర్మించడం హర్షణీయమని సర్పంచ్‌లు లకావత్ కిరణ్‌కుమార్, ముప్పిడి లక్ష్మి విజయప్రతాప్, సీరటి రాణిసుధాకర్, ఎర్ర మరియాశ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ ఎండి గౌస్, పీఆర్ ఏఈ ప్రదీప్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీటీసీలు కళ్యాణం మురళి, ఏర్పుల చైతన్యా హెబ్నేజర్, బానోత్ లలితా సోమ్లానాయక్ వార్డుసభ్యులు నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయాలకు శంకుస్థాపన



పాలకుర్తి: శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నాగిరెడ్డి

పాలకుర్తి: మండలంలోని గోపాలపురం, నర్సింగాపురం తండా, పెద్ద తండా, కొండాపురం, ఎల్లరాయని తొర్రూరు జీపీ కార్యాలయాల నిర్మాణాలకు ఎంపీపీ నాగిరెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి మదార్, పీఆర్ ఏఈ శ్రీనివాస్, సంబంధిత గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటిసి, ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణానికి..



కొడకండ్ల: శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ సత్తమ్మ

కొడకండ్ల: మండలంలోని రంగాపురంలోని దుర్గమ్మ ఆలయ ప్రహరీ నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ కేలోత్ సత్తమ్మ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధులు రూ.5 లక్షలు ప్రహరీగోడ నిర్మాణానికి మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు. సర్పంచ్ వల్లూరి సైదులు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మద్దెల భిక్షపతి, దేవస్థాన డైరెక్టర్ భాస్కర్‌రెడ్డి, దుర్గయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బచ్చన్నపేట: గ్రామాభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లక్ష్మాపూర్‌లో నిర్మించనున్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎంపీపీ బావండ్ల నాగజ్యోతితో కలిసి భూమి పూజ చేశారు. సర్పంచ్ నూకల నవ్య, ఎంపీడీఓ రఘురామకృష్ణ, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, నూకల నర్సిరెడ్డి, ఆగారెడ్డి,సోమిరెడ్డి, పంబాల లక్ష్మయ్య, ఆగారెడ్డి, పిడుగు మహేష్, కనుకయ్య, బాలస్వామి పాల్గొన్నారు.

బియ్యం అందజేత

తరిగొప్పుల: మండలకేంద్రానికి చెందిన బండ వెంకటమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా వైఎస్సార్‌టీపీ జనగామ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబసభ్యులను మండల నాయకులు గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. నాయకులు అర్జుల అంజిరెడ్డి, తలకొక్కుల రవి, ఎర్రబెల్లి బాలయ్య, బూస నర్సింహులు, కొమురయ్య, చింతల శంకరయ్య, కంటే రాములు, సంజీవులు, రోజీల, పుష్ప, లక్ష్మి, విజయ పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



జనగామ రూరల్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ప్రొఫెసర్ వెంకట రాజయ్య అన్నారు. గురువారం జనగామలోని స్టేషన్ రోడ్‌లోని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి అధ్యక్షతన 'రీడ్ అండ్ లీడ్' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన ప్రొఫెసర్ కృష్ణమోహన్ స్వయంగా రచించిన 'వాట్ షుడ్ ఐ బి' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు చొక్కయ్య, అప్సర్, సిద్ధిరాములు, భానుప్రకాష్, కిషన్, మంజుల, అనిత, పారిజాతం పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డికి ఘనస్వాగతం



దేవరుప్పుల: పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా రంగంలోకి దిగనున్న ఝాన్సీరెడ్డి తొలిసారి మండల కేంద్రానికి రావడంతో జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో పార్టీ మండల శ్రేణులు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి, వీరారెడి దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ జాకీర్, అనుబంధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రగతి వెలుగులు



జనగామ రూరల్ మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

జనగామ రూరల్: నాడు గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేకుండా ప్రజలు ఇబ్బందులు పడేవారని.. నేడు గ్రామాల్లో ప్రగతి వెలుగులు కనబడుతున్నాయని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని శామీర్‌పేటలో ఎంపీపీ మేకల కళింగరాజు ఆధ్వర్యంలో పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పాలన సౌలభ్యం కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. అనంతరం పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేసి వారిని సన్మానించారు. డీపీఓ వినోద్‌కుమార్, ఎంపీడీఓ హసీం, ఎంపీఓ సంతప్‌కుమార్, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ ప్రమోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి సర్పంచ్ స్వరూప, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి స్వామి, వార్డు సభ్యులు ఉన్నారు.

గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రమైన స్టేషన్‌ఘన్‌పూర్‌లో చేపట్టిన పల్లె ప్రగతి దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, ఆశలు, అంగన్‌వాడీ కార్యకర్తలు డివిజన్ కేంద్రంలో పల్లెప్రగతి ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ పల్లెప్రగతి అనే వినూత్న పథకంతో పనిచేశారన్నారు. కార్యక్రమంలో ఏసీపీ రఘుచందర్, ఐసీడీఎస్ జిల్లా అధికారిణి జయంతి, ఆర్‌డీఓ కృష్ణవేణి, సీఐ రాఘవేందర్, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీఓ సుధీర్, ఈఓ ఎ.సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఐలయ్య, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి పరితపిస్తున్న సీఎం



జనగామ: చెక్కు అందజేస్తున్న కిరణ్ కుమార్

జనగామ: సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాల అభ్యున్నతి కోసం పరితపిస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామానికి చెందిన నెమిలి బాల నర్సయ్య వైద్య పరీక్షల కోసం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరు చేయించిన రూ.30వేల ఆర్థిక సాయాన్ని కిరణ్ బాధిత కుటుంబానికి గురువారం అందజేశారు. బాధితుడు బాలనర్సయ్య మాట్లాడుతూ ఆపత్కాలంలో అండగా నిలిచిన సీఎం కేసీఆర్, కిరణ్‌కు రుణపడి ఉంటామన్నారు. సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రెడ్డబోయిన బాలస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు ఏడమ ఐలయ్య, ఉపాధ్యక్షులు కుర్ర శంకర్, బత్తిని అశోక్, రంగు శంకర్, చింతల వేణు, ఉదయ్, గుండె రాజు, సాయి, రాజు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట: మండలంలోని బండనాగారంలో ఇటీవల మృతి చెందిన పాము ఆండాలు కుటుంబ సభ్యులకు కిరణ్‌కుమార్‌గౌడ్ రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సర్పంచ్ శివరాత్రి కవిత, నాయకులు రాజనర్సు, జనార్దన్, బాలఎల్లయ్య, గూడెముల ప్రభాకర్, కరుణాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చర్య తీసుకోవాలి

చిల్పూరు: మండలంలోని కృష్ణాజీగూడెంలో తాగునీటి కోసం 2009లో నిర్మించిన మినీ వాటర్ ట్యాంకును కూలగొట్టిన వారిపై చర్య తీసుకోవాలని ఎంపీటీసీ సాదం నర్సింహులు, ఉప సర్పంచ్ సాదం రవి అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి ఇబ్బంది ఉన్న సమయంలో ప్రజా అవసరాల కోసం ట్యాంకును నిర్మించడంతో పాటు బోర్, పైప్‌లైన్ వేశారన్నారు. ఇటీవల గ్రామానికి చెందిన సాదం సమ్మయ్య, సాదం రాజులు ఇది తమ పట్టా భూమి అని ఇందులో ఎలా నిర్మిస్తారంటూ ట్యాంకును కూలగొట్టించారని అన్నారు. ఈ విషయంపై అధికారుల ఆదేశం మేరకు నోటీసు ఇచ్చినట్లు కార్యదర్శి తండారాం బాబు తెలిపారు.

పట్టా భూమి తమదే ..



మినీ వాటర్ ట్యాంక్‌ను కూలగొడుతున్న దృశ్యం

పట్టా భూమి తమదే అని సాదం సమ్మయ్య, సాదం రవిలు అన్నారు. 2009లో అప్పటి ప్రభుత్వంలోని నాయకులు తమను బెదిరించి అసంపూర్తిగా మినీ ట్యాంకు నిర్మాణం చేశారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అందులో చుక్క నీటిని నింపలేదని తెలిపారు. గుమ్మిగా తమ పట్టా భూమిలో ఉన్నందున కూల్చి వేయించామన్నారు. ఈ విషయంలో ఎక్కడికి పిలిచినా వచ్చి సమాధానం చెబుతామన్నారు.

నివాళి



చిల్పూరు: మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నాయకుడు రొడ్డ రాజు బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, గురువారం జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజయ్య, గ్రంథాలయ చైర్మన్ కృష్ణారెడ్డి, రైతు కోఆర్డినేటర్ యాదగిరి, సర్పంచ్ ప్రత్యూషారెడ్డి తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే రూ. 25 వేలు, జెడ్పీ చైర్మన్ రూ. 5 వేల ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేశారు. నాయకులు మనోజ్ రెడ్డి, రంగు హరీష్, ఉడుత వెంకన్న, రంగు రమేష్, ఆసరి రాజయ్య, గుర్రపు వెంకటేశ్వర్లు, కొయ్యడ రాందాసు, కొంరయ్య, గాలి ప్రవీణ్ ఉన్నారు.